క్లుప్తంగా

క్రమశిక్షణగా నడుచుకోవాలి



గుడివాడరూరల్: రౌడీషీటర్లు క్రమ శిక్షణతో జీవించాలని గుడివాడ తాలూకా ఎస్‌ఐ ఎన్.చంటిబాబు సూచించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో మండలంలోని రౌడీషీటర్లకు ఆదివారం కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొంగతనాలు, గొడవలు, అక్రమ మద్యం అమ్మకాలు, మారక ద్రవ్యాల విక్రయాల వంటివాటితో పాటు కోత ముక్క, కోడి పందేలకు దూరంగా ఉండాలని సూచించారు.

జాతీయ క్రీడల చీఫ్ రిఫరీగా మడకా ప్రసాదు



గుడివాడ టౌన్: గుడివాడ ఎస్‌పీఎస్ మున్సిపల్ హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు మడకా ప్రసాదు జాతీయ క్రీడల చీఫ్ రిఫరీగా ఎంపికయ్యారు. ఈ నెల 28 నుంచి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు ఉత్తరాఖాండ్‌లో జరుగుతున్న 33వ జాతీయ క్రీడలకు ఈయన రిఫరీగా వ్యవహరిస్తారు. ఖో–ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి ఎంఎస్ త్యాగి ఈ మేరకు ఆదేశాలు జారీ చేసినట్లు ప్రసాద్ తెలిపారు. మడకా ప్రసాదు నియామకంపై ఆంధ్రప్రదేశ్ ఖో–ఖో సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.సీతారామరెడ్డి, కృష్ణా జిల్లా సంఘం చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, ఖో–ఖో సంఘం చీఫ్ పేట్రాన్ కేకేఆర్ గౌతమ్స్ డైరెక్టర్ కె.అవినాష్, డీవైఈఓ ఐ.పద్మరాణి, ఎస్‌పీఎస్ హైస్కూల్ హెచ్‌ఎం ఎస్. శ్రీనివాసరావు ప్రసాదును అభినందించారు.

రక్తదానం


రక్తదానం చేస్తున్న కిరణ్

గుడివాడ టౌన్: కొనకళ్ల సీతయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యువకుడు ఆదివారం రక్తదానం చేసినట్లు ట్రస్ట్ చైర్మన్ కొనకళ్ల సీతయ్య తెలిపారు. స్థానిక 11వ వార్డుకు చెందిన వై. నారాయణమ్మ రక్తహీనతతో పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యసేవలు పొందుతుండగా రక్తం కావాలని కోరగా తమ ట్రస్ట్ సభ్యుడు కె.కిరణ్ స్పందించి రక్తదానం చేసినట్లు ఆయన తెలిపారు.

రీసోర్స్ సెంటర్ ప్రారంభం



ముదినేపల్లి రూరల్: స్థానిక బీసీ హాస్టల్లో రీసోర్స్ సెంటర్‌ను బీసీ జిల్లా సంక్షేమ అధికారి ఆర్‌వీ నాగరాణి ఆదివారం ప్రారంభించారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎస్సార్ శంకరన్ పేరుతో ఈ సెంటరును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆన్‌లైన్ తరగతుల ద్వారా విద్యార్థులకు ఉపయోగం ఉంటుందన్నారు. దీనిని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో నూరుశాతం ఫలితాలు సాధించాలన్నారు.

లలితాంబకు డీఎన్నార్ నివాళి



ముదినేపల్లి రూరల్: మండలంలోని చేవూరు పాలెంకు చెందిన వైఎస్సార్ సీపీ మండల నాయకుడు రంగిశెట్టి నరసింహారావు బంధువు లలితాంబ చిత్రపటానికి వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు ఆదివారం నివాళులర్పించారు. లలితాంబ ఇటీవలనే మృతి చెందారు. వీరి కుటుంబసభ్యులను డీఎన్నార్ పరామర్శించి, సంతాపం తెలిపారు. నాయకులు కటారి ఉమామహేశ్వరరావు, సత్యనారాయణ, కృష్ణ, సతీష్, రామకృష్ణ, బాబురావు, హరిబాబు, ఆనందదాసు శివయ్య పాల్గొన్నారు.

ఉచిత నేత్ర వైద్యశిబిరం



గుడ్లవల్లేరు: ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ సీఎల్ వెంకట్రావు ఆధ్వర్యంలో గుడ్లవల్లేరులో ఆదివారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో కంటికి సంబంధించిన వివిధ రుగ్మతలతో బాధపడుతున్న రోగులకు వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన రోగులకు కళ్లజోళ్లను సిఫార్సు చేశారు.


మొవ్వ మండలం భట్లపెనుమర్రులో భారీ పతాకం ఆవిష్కరణ


పామర్రులో వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించిన ఎంపీపీ అశోక్‌కుమార్


మండవల్లి గాంధీసేవాశ్రమంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎండోమెంట్స్ ఈఓ దివ్యశ్రీ


గుడివాడ కోర్టు ప్రాంగణంలో జెండా ఎగురవేస్తున్న 11వ అదనపు జిల్లా జడ్జి సుబ్రహ్మణ్యం


పమిడిముక్కలలో జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, ఎంపీపీ సుప్రజ

మహనీయుల త్యాగఫలం స్వాతంత్ర్యం

గణతంత్ర దినోత్సవాన్ని జిల్లాలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, పరిశ్రమలు, స్వచ్ఛంద సంస్థలు, కార్మిక సంఘాలు ఈ వేడుకలు జరిపారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. పలువురు మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలం స్వాతంత్ర్యం అని పేర్కొన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవం

గుడివాడ టౌన్: స్థానిక ఏలూరు రోడ్‌లోని కోర్టు ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా 11వ అదనపు జిల్లా జడ్జి జి.సుబ్రహ్మణ్యం జాతీయ పతాకాన్ని ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ఎన్నో త్యాగాల ఫలంగా వచ్చిన స్వాతంత్ర్యానికి ఒక క్రమబద్ధీకరణ ఏర్పడిన ఈ గణతంత్ర దినోత్సవం జరుపుకోవడం ప్రతి భారతీయునికి గర్వకారణం అని అన్నారు. జూనియర్ సివిల్ జడ్జి ఎస్. వాసుదేవ్, ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ పి.గాయత్రి, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కొడాలి హరినాథ్, మసిముక్కు నటరాజ్, న్యాయవాదులు పాల్గొన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీవో జి. బాలసుబ్రహ్మణ్యం జాతీయ జెండా ఎగురవేశారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాసరావు జాతీయ జెండా ఎగురవేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ స్టేడియంలో...

స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఆర్డీఓ జి. బాల సుబ్రహ్మణ్యం జాతీయ జెండా ఎగురవేశారు. స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి కె. రంగప్రసాదు పాల్గొన్నారు.

- స్థానిక విశ్వభారతి విద్యాసంస్థలు ఆధ్వర్యంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో సంస్థల చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. భారతీయ సంస్కృతీ సాంప్రదాయాలు ప్రతిబింబించేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.
- స్థానిక గౌతమ్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్లో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రిన్సిపాల్స్ సత్యారామ్, లక్ష్మీ ప్రసాద్, జ్యోతి, ప్రశాంతి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు. పట్టణంలోని ఏఎన్నార్ కళాశాల, వీకేఆర్, వీఎన్‌బీ అండ్ ఏజీకే ఇంజినీరింగ్ కళాశాల, కేటీఆర్ మహిళా కళాశాలలతో పాటు పలు ప్రైవేట్ కళాశాలల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.

పమిడిముక్కలలో..

పమిడిముక్కల: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ శ్రీను, తహసీల్దార్ కార్యాయలంలో తహసీల్దార్ నవీన్‌కుమార్, మండల పరిషత్ కార్యాయలంలో ఎంపీడీఓ దేవరపల్లి వెంకటేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ కాసాని వేద సుప్రజ, వైస్ ఎంపీపీలు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, ఎంపీటీసీలు గుర్విందపల్లి వంశీ, మీర్జా సజాద్ అలీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పామర్రులో..

పామర్రు: గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.


గుడివాడ మున్సిపల్ కార్యాలయంలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాము

తొలుత కార్యాలయంలో డాక్టరు బీఆర్ అంబేద్కర్, గాంధీ, వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు, నాయకులు ఆరుమళ్ల శ్రీనాథ్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, రాణి, శ్రీహరి, కొచ్చెర్ల శ్రీనివాసరావు, సుబ్బారెడ్డి పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జీ రవికాంత్ జెండాను ఆవిష్కరించారు. స్థానిక సచివాలయం–1 వద్ద గ్రామ కార్యదర్శి అబ్దుల్ సలీం జాతీయ జెండాను ఆవిష్కరించారు.

లింగవరంలో..

గుడివాడరూరల్: గుడివాడ తాలూకా పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ ఎన్.చంటిబాబు ఆదివారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండలంలోని లింగవరంలో మట్టా మాణిక్యాలరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్ నేతృత్వంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ వాసిరెడ్డి రామకోటేశ్వరరావు, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ వద్ద సీఐ పి.వెంకటరమణ, మండల పరిషత్ వద్ద ఎంపీడీఓ విష్ణుప్రసాద్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

పెదపారుపూడిలో..

పెదపారుపూడి: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ వై. రంగారావు జాతీయ జెండాను ఎగుర వేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ టీ. సీతామహాలక్ష్మి జాతీయ జెండాను ఎగుర వేశారు.


కైకలూరు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గణతంత్ర వేడుకల్లో డీఎన్నార్, నాయకులు

కార్యక్రమంలో ఈఓపీఆర్డీ వంగా శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని జమిదింటకుర్రులో గణ తంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పంచాయతీ కార్యాదర్శి గంటా కృష్ణవేణి జాతీయ జెండాను ఎగుర వేశారు. సర్పంచ్ శివ రామప్రసాద్ స్వీట్లు పంచిపెట్టారు.

మండవల్లిలో..

మండవల్లి: గణతంత్ర దినోత్సవాన్ని మండలంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. శ్రీ గాంధీ సేవాశ్రమంలో ఎండోమెంట్స్ కార్యనిర్వాహణాధికారి కె.దివ్యశ్రీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. సర్పంచ్ మెండా ఝాన్సీ, ఎం.సత్తిబాబు, టి.అప్పారావు, ఎం.సురేష్, పి.నాంచారయ్య పాల్గొన్నారు. స్థానిక సెంటర్‌లో అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.శాంతరాజు, ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్ఎస్ భాస్కరరావు, సర్పంచ్ ఎం.ఝాన్సీ ర్యాలీ నిర్వహించారు. మండవల్లి గ్రంథాలయంలో షేక్ పర్వీనా ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు.

భట్లపెనుమర్రులో..

భట్లపెనుమర్రు(మొవ్వ): జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య జన్మస్థలమైన మొవ్వ మండలం భట్లపెనుమర్రులో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం వంద అడుగుల స్థూపంపై 45 అడుగుల నిడివిగల జాతీయ పతాకాన్ని తహసీల్దార్ కే మస్తాన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ మట్టా ఇందిర, ఉప సర్పంచ్ చలసాని వెంకటరత్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పింగళి వెంకయ్య, గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మొవ్వ ఎంపీపీ కొండేటి ఇందిర ఎంపీడీఓ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

గుడ్లవల్లేరులో..


కైకలూరు ట్రావెలర్స్ బంగ్లాలో జెండా ఆవిష్కరణలో ఎమ్మెల్యే కామినేని


మండవల్లి సచివాలయం వద్ద గణతంత్ర దినోత్సవంలో పాల్గొన్న ఎంపీపీ పెద్దిరెడ్డి

గుడ్లవల్లేరు: జాతీయ నాయకులను ఆదర్శంగా తీసుకుని బాల్యంలోనే విద్యార్థులు ఆ నాయకుల మనో భావాలను పుణికిపుచ్చుకోవాలని హైదరాబాద్ సెయింట్ మైఖేల్ హైస్కూల్ మాజీ ప్రిన్సిపాల్ ఎస్.రాధారాణి అన్నారు. హైస్కూల్ డైరెక్టర్ నారాయణం శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన స్థానిక ఏఏఎన్ఎం అండ్ వీవీఆర్ఎస్ఆర్ హైస్కూల్లో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆమె జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్, పోలీస్‌స్టేషన్, మండల పరిషత్ కార్యాలయం, ఉలవలపూడి గ్రామ సచివాలయాల్లో తహసీల్దార్ బి.లోకరాజు, ఎస్ఐ ఎన్.వి.వి.సత్యనారాయణ, ఎంపీడీఓ టి.విజయసారథి, సర్పంచ్ పామర్తి కన్య భాస్కరరావు జెండా ఎగురవేశారు. గుడ్లవల్లేరు సాయి విద్యానికేతన్ స్కూల్లో అధినేత సింగంశెట్టి ఆదినారాయణ ఆధ్వర్యంలో మాజీ సర్పంచా బాలాజీ జెండాను ఆవిష్కరించారు. గుడ్లవల్లేరు లయన్స్‌లో చైర్మన్ నిమ్మగడ్డ శశికళ జెండా ఎగురవేశారు.

మండవల్లిలో..

మండవల్లి: స్థానిక సచివాలయంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామ దుర్గాప్రసాద్ హాజరయ్యారు. సర్పంచ్ మెండా ఝాన్సీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకుడు మెండా సురేష్, సూధాబత్తుల విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముదినేపల్లిలో..

ముదినేపల్లి రూరల్: రిపబ్లిక్‌డే సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీఓ వై.రామకృష్ణ జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, వైస్ ఎంపీపీ రాచూరి రాధా, ఎంపీటీసీ పల్లి శ్రీదేవి పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద జేఎస్ సుభానీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

తోట్లవల్లూరులో..


కైకలూరులో కోర్టులో జరిగిన గణతంత్ర వేడుకల్లో జడ్జిలు వీవీఎస్ఎం.లక్ష్మీ, శివకిరణ్


ముదినేపల్లిలో నిర్వహించిన రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొన్న అధికారులు, ఎంపీపీ


గౌతమ్ హైస్కూల్లో మార్చ్ నిర్వహిస్తున్న విద్యార్థులు

తోట్లవల్లూరు: గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రవికాంత్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కుసుమకుమారి, పోలీస్‌స్టేషన్లో ఎస్ఐ అవినాష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ సాయిప్రసన్న ఆదివారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి రవికుమార్, నెహ్రూ విగ్రహం, వాసవీ ఆలయం వద్ద ఆర్యవైశ్య సంఘం నాయకులు తమ్మన ఉమామహేశ్వరరావు, కొత్త శేష శ్రీనివాసరావు జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, ఎంపీటీసీ సభ్యురాలు అనురాధ, ఈఓపీఆర్‌డీ వెంకటేశ్వరమ్మ, వాసవీ ఆలయ చైర్మన్ తాడికొండ ఉదయసూర్య సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

కైకలూరులో..

కైకలూరు: కైకలూరు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) ఆదివారం జాతీయ జెండా ఎగురవేశారు. ఎంపీపీ పెద్దిరెడ్డి రాము, వైఎస్సార్‌సీపీ మండవల్లి మండలాధ్యక్షుడు బేతపూడి ఏసేబురాజు, నాయకులు బలే నాగరాజు, చినరాజు, రఫీ, మోహనరావు, పాపారావు, మహేష్ పాల్గొన్నారు. కైకలూరు కోర్టులో సీనియర్, జూనియర్ సివిల్ జడ్జిలు వీవీఎస్‌వీ.లక్ష్మీ, ఎం.శివకిరణ్‌లు గణతంత్ర వేడుకల్లో హాజరయ్యారు. ట్రావెలర్స్ బంగ్లాలో ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ జెండా ఆవిష్కరించారు. జాతీయ నాయకుల చిత్రపటాలకు నివాళులర్పించారు. తహసీల్దారు ఎండీ ఇబ్రహీం, కూటమి నేతలు హాజరయ్యారు. కలిదిండి మండలం సానారుద్రవరంలో ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ పాల్గొన్నారు.

నందివాడలో..

నందివాడ: స్థానిక పోలీస్ స్టేషన్లో గణతంత్ర దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎస్ఐ కె.శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పరిపాలనా విభాగం అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


తోట్లవల్లూరులో జెండా ఎగురవేస్తున్న ఎంపీడీఓ రవికాంత్


విశ్వభారతి పాఠశాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న చిన్నారులు


లింగవరంలో జెండాను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు జాన్‌విక్టర్


గుడ్లవల్లేరు మండలం ఉలవలపూడిలో జెండా ఆవిష్కరిస్తున్న భాస్కరరావు


పెదపారుపూడిలో జాతీయ జెండాను ఎగుర వేస్తున్న తహసీల్దార్ రంగారావు

ఎస్సీ వర్గీకరణ సాధిస్తాం

గుడ్లవల్లేరు: లక్ష డప్పుల గొంతుతో ఎస్సీ వర్గీకరణ సాధిస్తామని ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర జనరల్ సెక్రటరీ బుల్లా త్యాగరాజు అన్నారు. రిజర్వేషను పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ వచ్చిన సందర్భంగా ఆయన చిత్ర పటానికి ఆదివారం గుడ్లవల్లేరులోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు రాయల్ ప్రభాకర్, శ్రీకాంత్, సురేంద్ర, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

బెల్టుషాపులు నిర్వహిస్తే చర్యలు

గుడివాడరూరల్: బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ పి.వెంకటరమణ తెలిపారు. గుడ్లవల్లేరు మండలం కౌతవరంలో అక్రమంగా బెల్టుషాపు ద్వారా మద్యం అమ్మకాలు చేపడుతున్న ఎం.నాగ వెంకటరవికుమార్‌ను సిబ్బంది ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి ఆరు క్వార్టర్ సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

29 నుంచి ఆలయ ప్రతిష్ఠా మహోత్సవాలు

నిమ్మకూరు(పామర్రు): మండలంలోని నిమ్మకూరు ఎన్టీఆర్ కాలనీలో శ్రీకోందడరామ స్వామి వార్ల ఆలయ అభినవ శిలాబింబ ప్రతిష్ఠా మహోత్సవాలను ఈ నెల 29 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆదివారం తెలిపారు. 29న విష్వక్సేన పూజతో కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. 30న అగ్ని ప్రతిష్ఠ , అగ్ని ఆరాధన, అధివాసాంగ హోమాలు ఉంటాయని తెలిపారు. ఈనెల 31వ తేదీ ఉదయం శ్రీకోదండరామస్వామి విగ్రహ ప్రతిష్ఠ, కళావాహన, అర్చన, అనంతరం గోదర్శనం భక్త దర్శనం అనంతరం 11 గంటలకు కల్యాణం ఉంటుందని పేర్కొన్నారు. ఆలయంలో ప్రతిష్ఠా కార్యాక్రమాలను శ్రీ వైఖానస ఆగమ భగవత్ సుదర్శనం యోగానంద లక్ష్మీ నరసింహాచార్యులు, శిష్య బృందం వారిచే నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఫార్మసీ విద్యార్థిని, అధ్యాపకురాలి విజయం



గుడ్లవల్లేరు: స్థానిక వీవీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కాలేజీ విద్యార్థిని, అధ్యాపకురాలు విజయం సాధించారు. ఈ విషయాన్ని ఆదివారం ఆ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.లక్ష్మణరావు తెలిపారు. ఈ నెల 24న విజయవాడ కేవీఎస్ఆర్ సిద్ధార్థ కాలేజీ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌లో జరిగిన అంతర్జాతీయ సదస్సులో గొంగళి పురుగు కణాలను ఉపయోగించి వ్యాక్సిన్‌ను తమ కాలేజీ విద్యార్థిని ఎం.జోషిక రూపొందించటంపై ఈ–పోస్టర్‌ను ప్రదర్శించి ప్రథమ స్థానం సాధించినట్లు పేర్కొన్నారు. అలాగే తమ కాలేజీ అధ్యాపకురాలు ఎం.హారిక అధిక రక్త పీడనానికి వినియోగించే ఇర్బిసర్టాన్ టాబ్లెట్స్‌ను రూపొందించే విధానాలపై ఈ–పోస్టర్‌ను ప్రదర్శించి తృతీయ స్థానాన్ని సాధించినట్లు పేర్కొన్నారు.

కొల్లేరు సమస్యలపై ఫిర్యాదు

మండవల్లి: ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణకు కొల్లేరులో ఎదుర్కొంటున్న సమస్యలపై ఆదివారం తక్కెళ్లపాడు గ్రామస్తులు వివరించారు. సర్పంచ్‌తో గ్రామస్తులు ఎమ్మెల్సీని కలిసి కొల్లేరులో ఎదురవుతున్న సమస్యలు చెప్పారు.

సుబ్బారాయుడిని దర్శించుకున్న భక్తులు

ముదినేపల్లి రూరల్: ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం–చేవూరుపాలెం సెంటరులోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తులు పోటెత్తారు. భారీ సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారి పుట్టలో పాలు పోసి స్వామివారిని దర్శించుకున్నారు.

పెద్దింట్లమ్మ దేవస్థానంలో భక్తుల రద్దీ

కైకలూరు: కొల్లేటికోట పెద్దింట్లమ్మ దేవస్థానం భక్తులతో ఆదివారం కిటకిటలాడింది. అమ్మవారికి మహిళలు పాలపొంగళ్లు సమర్పించారు. ఏలూరు, పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాల నుంచి వచ్చిన భక్తులు కొనేరులో స్నానాలు ఆచరించి అమ్మకు వేడి నైవేద్యాలు సమర్పించారు. ఆదివారం ఒక్క రోజున భక్తులు సమర్పించిన విరాళాలు అన్నీ కలిపి రూ.69,652 ఆదాయం వచ్చిందని ఆలయ ఈఓ కూచిపూడి శ్రీనివాస్ తెలిపారు.

గుడ్ సమారిటన్‌గా గుర్తింపు

మండవల్లి: నిరీక్షణబాబు అనే వ్యక్తి 2024 నవంబర్ 28న రోడ్డు ప్రమాదంలో అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. అతడ్ని మండవల్లి గ్రామానికి చెందిన కందుల శ్యామ్ ఆస్పత్రికి తీసుకెళ్లడంతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. దీంతో కందుల శ్యామ్‌ను గుడ్ సమారిటన్‌గా గుర్తించి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా రూ.5 వేల నగదు, ప్రాణదాత అంటూ ప్రమాద వివరాలతో కూడిన లేఖను ఆదివారం అందజేసి అభినందించారు.

సీసీ రోడ్డు ప్రారంభం



పమిడిముక్కల: మండలంలోని అలీనబీపాలెంలో నూతనంగా నిర్మించిన 40 అడుగుల ఎత్తు గల జాతీయ జెండా స్థూపాన్ని ఆదివారం ఎమ్మెల్యే కుమార్‌రాజా ఆవిష్కరించారు. అనంతరం సీసీ రోడ్లను ప్రారంభించారు. హోప్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. సర్పంచ్ జనాబ్ సుల్తానా బేగం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.